



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 8 జూన్ 2025

పేజీలు : 8




# డిజేఆర్ ట్రస్ట్ నిస్వార్ధ సేవలు

ప్రజా నాయకుడు ఎమ్మెల్యే దామచర్ల సారథ్యంలో ట్రస్ట్‌కు శ్రీకారం

నాడు ఒంగోలులో రూపాంతరం, నేడు రాష్ట్రవ్యాప్తంగా ట్రస్ట్ సేవలు

ఒంగోలు నియోజకవర్గ పేద ప్రజలకు ట్రస్ట్ కొండంత భరోసా

రాజకీయాలకు అతీతంగా నిర్విరామ సేవా కార్యక్రమాలు

పేద విద్యార్థుల భవితకు 'డిజేఆర్' ఆపన్న హస్తం


టాలెంట్ టెస్ట్ ద్వారా 100 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య

స్కాలర్ షిప్స్, బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తా

ఎమ్మెల్యే దామచర్ల






ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్ల కుటుంబం అంటేనే పేదల గుండె చప్పుడు. విలువలతో కూడిన రాజకీయాలు ఆ కుటుంబం సొంతం. స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పరితపించిన వ్యక్తి ఆ పెద్దాయన. తాత వారసత్వాన్ని అందిపుచ్చుకున్న మనవడుగా దామచర్ల జనార్ధన్... ఒంగోలు నియోజకవర్గ ప్రజల్లో ప్రజా నాయకునిగా చోటు దక్కించుకున్నారు. ఒంగోలు శాసన సభ్యులుగా నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు తీయిస్తూ... మరో పక్క స్వచ్ఛంద ట్రస్ట్ డిజేఆర్ స్థాపించి పేదలకు నిర్విరామ సేవలందిస్తున్నారు.

**దామచర్ల నాగసత్యలత సారథ్యంలో....**

ఒంగోలు శాసనసభ్యులు మిగతా 3లో..

# మహిళల పట్ల సైకో బ్యాచ్ పైశాచిక ఆనందం

## రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆగ్రహం



సూర్యప్రతినిధి, ఒంగోలు: మహిళలపై వైసీపీ భజన బృందం, సైకో బ్యాచ్ అసభ్య వ్యాఖ్యలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డలను అవమానించేలా మాట్లాడిన ఏ వ్యక్తినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో స్థాపించిన సాక్షి మీడియాలో కూర్చుని చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్నే తీవ్ర మనోవేదనకు గురి చేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పినా సిగ్గురాలేదని, ఇంకా అమరావతి, ఆ ప్రాంత మహిళా రైతులపై విషం కక్కడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. టీవీ చర్చలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని అన్నారు. జుగుప్సాకర వ్యాఖ్యలతో మహిళలను కించపరిచేవారు మనుషులేనా అని నిలదీశారు. గత పాలకులు ఎక్కడి నుంచి పాలన చేశారని, అమరావతిలో కాదా అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత జగన్‌కు మహిళల పట్ల గౌరవం లేకనే తన పార్టీ నేతల్ని కూడా విలువల్లేని వారిగా తయారు చేశారన్నారు. మహిళలపై మరో మారు నోరు జారితే వేరే రూపంలో బుద్ధి చెప్తారని తెలిపారు.

# మోడీ పాలనలో దేశం సుభిక్షం

## బిజెపి అధికార ప్రతినిధి సాదినేని యామిని



వివరాలు 7 లో



8 లో

# త్యాగానికి ప్రతీక బక్రీద్ : మంత్రి స్వామి

# నేడు కొత్తపట్నం సముద్ర తీరంలో యోగాసనాలు

## ప్రజలు విస్తృతంగా యోగాలో పాల్గొనాలి – జిల్లా కలెక్టర్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'యోగాంధ్ర– 2025' మాసోత్సవాల్లో భాగంగా ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, అందులో భాగంగా నేడు ఆదివారం కొత్తపట్నం మండలంలోని కొత్తపట్నం బీచ్ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ యోగ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని, యోగ కార్యక్రమానికి హాజరుగు వారు తమతో పాటు యోగ మ్యాట్‌ను తీసుకురావలసిందిగా తెలిపారు.

## శింగరకొండ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో శనివారం భక్తులు పోటెత్తారు. ఉభయ దేవేరులకు ప్రీతిపాత్రమైన వారం శనివారం అయినందున ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఉదయం పంచామృతాభిషేకం, అలంకరణ జరిపిన తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. ఆకుపూజలు, వాహనపూజలు, గోత్రనామార్చనలు జరిగాయి. సాయంత్రం జరిగిన పల్లకీసేవలో స్వామి, అమ్మవార్లకు నగరోత్సవం జరిగింది. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో లడ్డూ ప్రసాదాల క్యూలైన్ వద్ద రద్దీ అధికంగా ఉంది.

**వెండికిరీటం అందించిన తెదేపా నేత కుటుంబం..**


మహాకుంభాభిషేకం అనంతరం ప్రసన్నాంజనేయ స్వామికి ఒంగోలు నగరపాలక సంస్థ 37వ డివిజన్ తెదేపా అధ్యక్షులు మేడికొండ మోహనరావు రమాదేవి దంపతులు వెండి కిరీటం బహుకరించారు. 1.600 కిలోల బరువు కలిగిన ఈ వెండి కిరీటం విలువ రూ.1.76 లక్షలుగా దాత వెల్లడించారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం అర్చకులకు అందజేశారు. ఆమేరకు వెండి కిరీటాన్ని స్వామి వారికి అలంకరించారు.

## రాతి ముఖమండపానికి రూ 1,01,116/- విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ఆముదాలపల్లి ప్రకాష్ రావు ఈశ్వరమ్మ దంపతులు రూ 1,01,116/- విరాళం అందించారు. ఆ మేరకు జూనియర్ అసిస్టెంట్ చాగంటి మధు తగు రసీదును, స్వామివారి ప్రసాదం, దాతకు అందించారు.

## కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులను బహిష్కరణ చేయాలి: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అమరావతి ని వేశ్యల రాజధాని గా పేర్కొన్న జగన్ ఏజెంటు లైన సాక్షి టీవీ ఛానల్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరావు, విశ్లేషకుల ముసుగులోనున్న కృష్ణంరాజు లకు ఉరి శిక్షను ఖరారు చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజలను అవమానానికి గురి చేశారని శ్రీనివాసరావు, సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను డిమాండ్ చేశారు. సైకో జగన్ కు ఉరి శిక్షను అమలు చేయాలని,అప్పుడే ఇలాంటి సైకో టీం అంతం అవుతారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైయస్సార్ క్రిమినల్ పార్టీ చెందిన,దొంగల ముఠా ను అరెస్టు చేస్తేనే,రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అదుపులోకి వస్తుందని శ్రీనివాసరావు తెలిపారు. అమరావతి రాజధాని మీద మొదటి నుండి సాక్షి దినపత్రిక,టివి విష ప్రచారం చేస్తున్నా,కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శ్రీనివాస్ రావు ప్రశ్నించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో శనివారం జరిగిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. టంగుటూరులోని పెద్ద మసీదు వద్ద శనివారం ఉదయం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం పెద్ద మసీదు నుండి ముస్లిం సోదరులు ర్యాలీగా బయలుదేరి ఒంగోలు రోడ్డు లోని అగ్నిమాపక కేంద్రం వద్దగల ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువు బక్రీదు పర్వదినాన్ని గురించి ముస్లిం సోదరులకు వివరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరుల పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణం, కొంగలవీడు రోడ్డులోని ఈద్గా మైదానంలో జరిగిన పవిత్ర ప్రార్థన కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వారితో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని, నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు అని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృద యంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ముస్లిం మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటామని తమకు ఏ సమస్య వచ్చినా తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతులకు సకాలంలో విద్యుత్తు సరఫరా అందజేయాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తోటవారిపాలెం పంచాయతీలోని వ్యవసాయ భూములను చీరాల వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో విద్యుత్ అందకపోవడంతో నీరులేక ఎండిపోతున్న పంటల గురించి రామణారెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ చీరాల నియోజక వర్గంలో అధిక శాతం ఇసుక భూములు కావడంతో బోర్ల ద్వారా పంటలకు నీటిని అందించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉదయం 6 గంటలకే వ్యవసాయ కరెంట్‌ను ప్రభుత్వం అందించడంతో పంటలు బాగా పండి రైతులు వ్యాపిగా ఉన్నారని అయితే ప్రస్తుత ప్రభుత్వం 6 గంటలకు ఇవ్వాల్సిన కరెంటును ఉదయం 9 గంటలకు ఇస్తున్నాడంతో అప్పటికే నారుమడుల్లో నీరు లేక పంటలు వాడిపోతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రైతులకు అనుకూలమైన సమయంలోనే కరెంటు సరఫరాను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తోటవారిపాలెం రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందూ సాంమ్రాజ్య దినోత్సవం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శనివారం హిందూ సాంమ్రాజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజున హిందూ పాదశాహి శివాజీ కి చత్రపతిగా బిరుదు ఇచ్చి బంగారు సింహాసనంపై ఉంచి పట్టాభిషేకం చేసిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ తల్లి జిజియా బాయి రామాయణ మహాభారత వీర గాధలను తెలియజేస్తూ, సమర్ధ రామదాసు గురువుగారి మార్గదర్శకత్వంలో తన 17వ ఏట నుండి 72 సాంబ్రాజ్యాలను జయించి 12 చదరపు కిలోమీటర్ల పరిధిలో 300 కోటలను నిర్మించి హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ హిందూ ధర్మ రక్షకుడిని అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేల్పూరు శ్రీనివాసరావు,బండారు శ్రీనివాసరావు,రావూరి సత్యనారాయణమూర్తి,చింతల మురళీకృష్ణ,క్రాప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి: సిఐటియు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం 2005లో కేంద్రంలో ఉన్న యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, అప్పటినుంచి ఇప్పటి దాకా ఒక చట్ట రూపకంగా తీసుకొచ్చిన అంశాల్లో భాగంగా వంద రోజులు పని కల్పించారని, దానిని 250 రోజులుగా కల్పించా లని, కనీస రోజు వారి కూలి 600 రూపాయలు అమలు చేయాలని, 2025-26 సంవత్సరంలో మార్చి నుంచి ఇప్పటిదాకా 8 వారాల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య దృష్టికి తీసుకొని రావటం జరిగినది. శనివారం ఇమ్మడి చెరువు ఊట చెరువు పని ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలు చేస్తున్న పనులు సంతృప్తిగా ఉన్నాయని, కానీ 8 వారాల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఉపాధి కూలీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి వారి జీవనోపాధిని మెరుగుపరచాలని, రోజువారీ కూలీ 307రూ పడేలాగా కృషి చేసీ ప్లే షిప్‌లు అందివ్వాలని వారన్నారు. కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లో భాగంగా మజ్జిగ, తట్ట, బుట్ట గడ్డపారలు ఉచితంగా సరఫరా చేయాలని, ప్రధమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని, లేబర్ కోడ్స్ మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంభరించుకోవాలని, జులై 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపారన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముస్లింలకు రంజాన్ పండుగ తరువాత రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ, ముస్లింలు ప్రతి సంవత్సరం ఇస్లామిక్ క్యాలెండర్ చివరి మాసం 10 వ రోజున ముస్లిం లు బక్రీద్ పండుగ జరుపుకుంటారు. త్యాగం,సహనం, అంకితభావం, ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్ పండుగ, ముస్లిం ల పవిత్ర హజ్ యాత్ర కి ముగింపుగా చేసుకునే ది బక్రీద్ పం డుగ. త్యాగాన్ని గుర్తుచేస్తూ, స్వార్థాన్ని త్యజించడమే ఈ పండుగ సారాంశంచెడును మంచితో ఎదుర్కోవడమే విజయస్వప్నంలో ఎదగడా నికి ఏకైక మార్గ మనీ మత గురువులు తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తి తో త్యాగం, సహనం, పరోపకారం,బాధ్యతాభావం అలవర్చు కోవాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదర,సోదరీమణులు అందరు ఈ పండుగను శనివారం జరుపుకున్నారు. అనంతరం భట్టిప్రోలు, అద్దేపల్లి, వెల్లటూరు, పల్లెకోన, వేమవరం గ్రామాలలోని ముస్లిం సోదరులు ఊరేగింపుగా వెళ్లి గ్రామ మునకు దగ్గరలో నున్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## సెయింట్ జోసెఫ్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవ త్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు ప్రకటించాయి. ఇందులో భాగంగా ఉలవపాడులోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ అవార్డులకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కె.వి.వర్గీస్ శనివారం తెలిపారు. మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన సిహెచ్ రామిరెడ్డి, భీమవరం గ్రామానికి చెందిన కె భవ్యశ్రీ అవార్డులు సాధించారు ఎంపికైన విద్యార్థులకు ఈనెల 9 తేదీ జిల్లా కేంద్రంలో 20 వేల నగదు తోపాటు మెడల్, అప్రిషియేషన్ సర్టిఫి కెట్ అందజేస్తారని ఆయన తెలిపారు. అవార్డులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ కె.వి.షీనా, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.





# డిజేఆర్ ట్రస్ట్ నిస్వార్ధ సేవలు



(మొదటి పేజీ తరువాయి)

దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత సారథ్యంలో డిజేఆర్ ట్రస్ట్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. నాడు ఒంగోలుకే పరిమితం అయిన డిజేఆర్ ట్రస్ట్ నేడు రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తృతం అయ్యాయి. ఇప్పటి వరకు ఒంగోలు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. వేసవి దృష్ట్యా ఒంగోలులో 25 డిజేఆర్ ట్రస్ట్ చలివేంద్రాలు ఏర్పాటు చేసి బాట సారుల దాహార్తిని తీరుస్తున్నారు. అదే విధంగా అనేక రూరల్ ప్రాంతాలు, నగర ముఖ్య ప్రదేశాల్లో పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. 200 మందికి పైగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు. పేదలకు గొడుగులు, వృద్ధాశ్రమంలో భోజనాలు, శిశు వైద్యశాలలో సేవలు వంటి ఎన్నో కార్యక్రమాలను ట్రస్ట్‌ద్వారా చేపట్టారు.

**100 మంది పేద విద్యార్ధులకు ఉచిత విద్య**

డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది పేద విద్యార్ధులకు ఉచిత విద్యను అందిస్తుంది. ఈ క్రమంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్ధులను 100



మందిని ఎంపిక చేశారు. వారి విద్యా అవసరాలు మొత్తం ట్రస్ట్ బరాయించనుంది. వారి చదువుకు కావాల్సిన స్కాలర్ షిప్, బుక్స్, బ్యాగులు అన్నీ ట్రస్ట్ బరాయించనుంది.

**సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తా...**
**- ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్**

డిజేఆర్ ట్రస్ట్ ద్వారా ఎంపికైన 100 మంది పేద విద్యార్ధులకు శనివారం ఎంఎస్ ఫంక్షన్ హాల్లో స్కాలర్ షిప్‌లు, బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. దామచర్ల కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ సేవ చేయడంలో వచ్చే తృప్తి దేనిలో ఉండదు. డిజేఆర్ ట్రస్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రతీ ఏడాది 100 మంది పేద విద్యార్ధులకు ఉచిత చదువు బాధ్యతను తీసుకున్నట్లు తెలియజేశారు. తల్లిదండ్రుల కూడా పిల్లలను బాగా చదివించాలని సూచించారు. ప్రజలకు సేవ చేసేందుకు దామచర్ల కుటుంబం వెళ్లప్పుడు ముందుటుందన్నారు.

**భవిష్యత్తులో ట్రస్ట్ సేవలు విస్తృతం**
**- మేనేజింగ్ డైరేక్టర్ దామచర్ల నాగసత్యలత**

డిజేఆర్ ట్రస్ట్ సేవలు భవిష్యత్తులో ఇంకా విస్తృతం చేయనున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరేక్టర్ దామచర్ల నాగసత్యలత స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దామచర్ల సహకారంతో ట్రస్ట్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం 100మంది పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, ట్రస్ట్‌కు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**మీ భవిష్యత్తుకు డిజేఆర్ కొండంత అండ**
**- డైరేక్టర్లు దామచర్ల అనూష లక్ష్మీ, తనూజ లక్ష్మీ**

మీ బంగారు భవిష్యత్తుకు డిజేఆర్ కొండంత ఆర్ధిక భరోసాను ఇస్తుందని ట్రస్ట్ డైరేక్టర్లు దామచర్ల అనూష లక్ష్మీ, తనూజ లక్ష్మీలు తెలిపారు. ప్రతీ ఒక్క విద్యార్ధి చక్కగా చదువుకోవాలని సూచించారు. చదువే మన జీవితాన్ని నిర్ణయిస్తుంది. మీపై పెట్టుకున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి జీవితంలో పై స్ధాయికి రావాలని, ఈ క్రమంలో ట్రస్ట్ మీకు వెళ్లవేళలా తోడుగా అండగా ఉంటుందని దామచర్ల అనూష లక్ష్మీ, తనూజ లక్ష్మీ భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్షిణీ విద్యా సంస్ధల అధినేత గోరంట్ల రవికుమార్, ప్రైవేటు ఉపాధ్యాయులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మంత్రివర్గ నిర్ణయాలను వెంటనే ఉపసంహారించుకోవాలి

### సీఐటీయు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్మికుల నడ్డి విరుస్తూ, వారి హక్కులు కాలరాసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పని గంటలు పెంచుతూ తీసుకున్న మంత్రివర్గ నిర్ణయాలను వెంటనే ఉపసంహారించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు చీమకుర్తి గ్రానైట్ కార్మికుల గేట్ మీటింగ్లో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలు మారుస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇటీవల సిఐఐ సదస్సులో మాట్లాడుతూ సంపద సృష్టికర్తలు పారిశ్రామిక వేత్తలు అనే వ్యాఖ్యలు వెనక ఇదే అంశం దాగుందన్నారు. మహిళలు రాత్రిపూట కూడా పనిచేయవచ్చనీ తీర్మానం చేయడం పట్ల తీవ్రంగా విమర్శించారు. శ్రామిక మహిళలకు పని ప్రదేశాల్లో సరైన రక్షణ లభించట్లేదని ప్రతి పరిశ్రమంలో సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని చేసిన తీర్మానం ఎక్కడ అమలు కావడం లేదు అని ఇప్పుడు మహిళలు రాత్రిపూట కూడా పనిచేయాలని తీర్మానించడం సిగ్గుచేటైన విషయం అని వెంటనే రాష్ట్ర మంత్రివర్గం చేసిన కార్మికుల పని గంటలు పెంపు, మహిళల కు నైట్ డ్యూటీ, కార్మిక చట్ట సవరణ నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.ఆంజనేయులు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.అప్ప లనాయుడు, కనకరాజు పుల్లయ్య, శ్రీను, ప్రసాద్, సూర్య నారాయణ, రమణ కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ బెటర్మెంట్, సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజ్ విద్యార్ధుల ప్రభంజనం



పొదిలి, మేజర్ న్యూస్ : శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో స్ధానిక వీరిశెట్టి జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎంపీసీ విభాగంలో షేక్ ఆవిదహమ్మద్ భాష 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి రాష్ట్రస్ధాయిలో మూడవ ర్యాంకు సాధించారు. అలాగే బైపిసి విభాగము నందు నల్లమారి మణి శ్రీ 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్ర రెండవ స్ధానంలో నిలిచారు. సిఇసి విభాగము నందు తోట మౌనిక 500 మార్కులకు 461 మార్కులు ,ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు 464 మార్కులతో కోడూరి లక్ష్మీ శైలజ స్టేట్ 4 ర్యాంక్ సాధించారు. అలాగే 461 మార్కులు సాధించిన దుర్భాకుల సాయి కృష్ణ మనస్విత్, షేక్ సదాఫ్ బేగం,బైపిసి విభాగము నందు 440 మార్కులకు 433 మార్కులు సాధించిన కాకునూరి శివసాయి పవన్ తేజ స్టేట్ 4 ర్యాంక్ సంధించారు ఈ సందర్భంగా ర్యాంపులు సాధించిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, డైరెక్టర్ వేల్పుల కృష్ణంరాజు, ప్రిన్సిపాల్ సాతర్ల నరసింహారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ముస్లింల పవిత్ర పండగ బక్రీద్ పురస్కరించుకొని మండలంలో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి తమ భక్తిని చాటుకున్నారు మండలంలోని సంతమాగులూరు పాత మొగులూరు పుట్ట వారి పాలెం వెల్లల చెరువు మిన్నికల్లు కుందుర్రు ఏల్చూరు కొమ్మలపాడు గ్రామాలలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పండుగ వాతావరణంలో నమాజు చేసి తమ భక్తిని చాటుకున్నారు.



## నూతన హెచ్‌ఎంకు బాధ్యతలు అప్పగింత



కొత్త పట్నం, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా కొత్త పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై రావడం జరిగింది. ప్రధానోపాధ్యాయులుగా ఎం శ్రీనివాసరావు కొత్తపట్నం హైస్కూల్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన మన్నం శ్రీదేవి పదోన్నతిపై బెస్తవారిపేట బాలుర ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలుగా నియమితులయ్యారు. అనంతరం కొత్త పట్నం హెచ్‌ఎం ఎం శ్రీనివాసరావుకు ఇంచార్జ్ హెచ్ ఎంఎం శ్రీదేవి పాఠశాల బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. హెచ్‌ఎం ఎం శ్రీనివాసరావు పాఠశాలలోని తరగతి గదులు అన్నింటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ పిడి సాయి కిషోర్, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, జీవశాస్త్రం ఉపాధ్యాయుని ధనలక్ష్మి పిడి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్

### ముస్లీం సోదరులకు టిడిపి నేతలు మజ్జగ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బక్రీద్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్ధానిక కొణిజేడు బస్టాండ్ వద్ద ఉన్న ఈద్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు దైవ సందేశాన్ని ఇచ్చారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 29వ డివిజన్‌లో పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో బక్రీద్ సందర్భంగా డివిజన్‌లోని ఈద్గా మసీదులో నమాజ్ చేసుకొన్న తరువాత మార్గమధ్యంలో సుమారు ముస్లిం సోదరులకు అందరికీ చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పార్టీ అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కపిల్ భాష, పార్లమెంట్ అధికార ప్రతినిధి బండారు మదన్, షేక్ అమ్రుల్లా, క్లస్టర్ ఇంచార్జ్ దాయనేని ధర్మారావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్, కోకోనట్ బాబు, షేక్ బాబు, షేక్ అక్బర్, 25వ డివిజన్ అధ్యక్షులు పులివర్తి అజయ్, 27వ డివిజన్ అధ్యక్షులు పప్పు శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ఏనుగులు సురేష్ బాబు, డివిజన్ మహిళలు గుంజి విజయలక్ష్మి, షేక్ షాహినా, గుద్దేటి వెంకాయమ్మ, డివిజన్ నాయకులు ఎండ్లూరి నాగేశ్వరరావు, డీలక్స్ మస్తాన్ ఆటో మస్తాన్, షేక్ సుభాని, షేక్. అశ్రఫ్ వలి, షేక్. కాలీషా, షేక్.సర్దార్, షేక్ దరియా, షేక్. షబ్బీర్, మొహమ్మద్, ముజీమ్, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా

**- శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి**

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని శాసనసభ్యుల వారి క్యాం కార్యాలయంలో 22 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్న కూడా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని దానికి నిదర్శనం ఒక్కో నియోజకవర్గము నుండి వందల సీఎం రిలీఫ్ ఫండ్ అప్లికేషన్‌లు వస్తున్న కూడా నిరాశపరచకుండా ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి నుండి రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని అన్నారు. చెక్కులను అందజేశారు. మొత్తంగా సుమారు 12 లక్షల పైగా సీఎం సహాయ నిధి నుంచి 22 మందికి చెక్కులు పంపిణీ చేశారు.

## బక్రీద్ వేడుకల్లో కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలోని పెదనాగులవరం రోడ్డులో ఉన్న ఈద్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిక అని ఈద్గా ఒక పవిత్ర స్థలమని తాను గుడికి వెళ్లినట్టే అల్లాహ్ కు తన కష్టాలు చెప్పుకుంటానని తాను చిన్నప్పుడు నుంచి ముస్లిం



సోదరులతోనే కలిసిమెలిసి పెరిగానని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల్లో ముస్లిం సోదరులు తనకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంటారని సాధ్యమైనంత వరకు వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తుంటానని అన్నారు.

## శ్రీ అమరలింగేశ్వర స్వామి సన్నిధిలో గౌరీ అమర్‌నాథ్ పూజలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అణు మల్లిపేట శ్రీ గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి, శ్రీ రామలింగ చౌడేశ్వరీ దేవస్థానంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్ మార్కెటింగ్ చైర్మన్ కౌతారపు జనార్దన్ ,గుత్తి శివయ్య, దుర్గామల్లేశ్వరి, జంగిలి రాముడు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే ఉగ్ర






కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,5 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులలో పారిశుద్యం అద్వానంగా ఉందని, వీధి లైట్లు, త్రాగునీరు, సిమెంట్ రహదారులు నిర్మించాలని ప్రజలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారులు, త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజి వంటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. డ్రైనేజి కాలువలు నిర్మాణం అనంతరం సిమెంట్ రహదారులు నిర్మిస్తామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అవసరమున్న చోట డ్రైనేజి కాలువలు, సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. బొగ్గులగొంది కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రహదారికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోసఫ్, ఏఈ మాధవ, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నాయకులు వివిఆర్ మనోహరరావు, నరసింహ, నారాయణ, ముకుంద, చింతలపూడి తిరుపాలు, షరీఫ్, దొరసాని, పార్వతి, తులసి, నారాయణమ్మ, ధనలక్ష్మి ఉన్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు





పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రార్థనలతో ఆలయాలు సందడి చేశాయి. ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి సీఐ ఎం.బీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి దేశ ప్రజల శాంతి, ఐక్యత కోసం దీవెనలు కోరారు. అన్ని మతాల మధ్య సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా పామూరు పోలీసులు అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండుగ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, షేక్ హాజీ గౌస్, షేక్ గౌస్ బాషా, షేక్ ఖాజా రంతుల్లా, కావేరి రసూల్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### దర్శి నియోజకవర్గంలో ...

దర్శి, మేజర్‌న్యూస్: భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ పర్వదినాన్ని ముస్లిం సోదరులు నిర్వహించుకున్నారు. దర్శి నియోజకవర్గంలో ఈద్గా మైదానములో శనివారం ముస్లిం సోదరులు వేల సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు అల్లాహ్ పట్ల భక్తి భావము, సేవ నిస్వార్ధము లేకుండా ఏంతో నిస్వర్ధ జీవితమూ, సోదరభావంతో బ్రతకాలని తెలియచేశ్వారు. ఈ కార్యక్రమంలో భాగముగా ముస్లింలు అందరూ ఐక్యతతో కలిసి వుండి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.



## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బంకా మాలకొండయ్య కుమారుడు రామ్మోహనరావు వివాహ వేడుకల్లో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమారుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట నాయకులు ఆవుల వెంకటలక్ష్మయ్య, మహాలక్ష్మయ్య, సీతారామయ్య, కె.వెంకటకొండయ్య, పలువురు స్థానికులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో బుర్రా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బెంగుళూరు నగరం లోని సాతన్నూర్ శ్రీనివాసపురం తాపాసి రోస్ బే విల్లాస్ నందు మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశం వైభవంగా జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి పూజా కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపిపి నూతన గృహప్రవేశం పూజల సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్, మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, అభిమానులు పాల్గొని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లుకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

# కనకనాగవరపమ్మ అమ్మవారి సంబరాలు ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నాయునిపల్లిలోని చుండూరులంప గ్రామస్తులు శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి తిరునాళ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం దేవర ఇంటి వద్ద పూజలు నిర్వహించి సంబరాలు ప్రారంభించినట్లు పెద్దశెట్లు చుండూరు వెంకటేశ్వర్లు, పొగడదండ శ్రీనివాసరావు, బాణాల సాంబశివరావు, సోమిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పోతురాజు స్వామి వారికి బోనం సమర్పించినట్లు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించినట్లు వారు పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి మహాలక్ష్మి అమ్మవారికి అంకమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లికి, పసుపు, కుంకుమలు, వడపప్పు, పానకాలు, నైవేద్యం చెల్లించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో కనక తప్పెట్లతో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిం చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాణాల పెద్దన్న, పొగడ దండ వెంకటేశ్వర్లు, చుండూరి సుబ్బయ్య, గంటా వెంకటేశ్వర్లు, చుండూరు మస్తాన్ రావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సీఎస్ పురం మండలం బొంతవారిపల్లి గ్రామా నికి చెందిన దుగ్గా జయమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దుగ్గా సరళ సహకారంతో శనివారం అన్నదానం చేశారు. అన్నదానం చేసిన సరళను వృద్ధులు ఆశీర్వదించి కృత్షతలు తెలియజేశారు.

## భట్టిప్రోలు డిప్యూటీ తహశీల్దారుగా శాంతలక్ష్మీ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల రెవిన్యూ కార్యాలయంలో నూతన డిప్యూటీ తహసీల్దారుగా అనగాని శాంతలక్ష్మి నియమితులయ్యారు. సాధారణ రెవిన్యూ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా చెరుకుపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు గా విధులు నిర్వహించుచున్న అనగాని శాంతలక్ష్మి భట్టిప్రోలు మండల డిప్యూటీ తహశీల్దారు గా బదిలీ అయ్యారు.ఇక్కడ గతంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసిన నాగరాజు వేరే ప్రాంతానికి బదిలీ అయిన నాటి నుండి డి టి.పోస్టు ఖాళీగా ఉండిన నేపథ్యంలో ప్రస్తుతం శాంత లక్ష్మిని ఉన్నతాధికారులు నియమించారు.

# ఈద్గామిట్ట దర్గాలో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే బక్రీద్ పండుగ ఇచ్చే సందేశం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గామిట్ట దర్గాలో ముస్లింలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం రోజున కుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుంది అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదర భావం చూపాలన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుల త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పండుగ జరుపుకుంటారని ఆయన తెలిపారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని కుర్బానీ సాంప్రదాయం ప్రతి ఏటా గుర్తు చేస్తుందన్నారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సంధాని బాషా, షేక్ యస్దాని, షేక్ అజీమ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ విందులో దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సందని బాషా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో శనివారం రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని, త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నెబోయిన మాలకొండయ్య, షేక్ యస్దాని బాషా, నక్క బ్రహ్మేశ్వరరావు, సుదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజమహేంద్రవరపు సత్యన్నారాయణ, అంజలి వివాహ కార్యక్రమానికి హాజరై వివాహ దినోత్సవ శుభాకాంక్షలు మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయుకులు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్యాగ గుణాన్ని నేర్పే పండుగ బక్రీద్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: డెమొక్రాటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ 69/21 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్ మాట్లాడుతు. నిజానికి 'బక్రీద్' త్యాగాల పండుగ" ఈ పదం వినటానికి, చదవటానికి చాలా ఆశ్చర్యంగా ఉంది కదూ! ఎందుకంటే 'పండుగ' అంటే ఇంటిల్లిపాదీ కొత్త బట్టలు, రుచికరమైన ఆహారాలు వండుకు తింటూ సంతోషంగా గడపటం అన్నదే అందరికీ తెలిసింది. కానీ, ఇస్లాం దీనికి పూర్తి భిన్నంగా మీ ఇంటల్లిపాదీ జరుపుకునే పండుగలో బీదలను మీ దగ్గరి బంధువులను, మీ ఇరుగుపొరుగువారిని కూడా మీ సంతోషంలో భాగస్వాములుగా చేసుకుని, వారికి మీకు కలిగి ఉన్నంతలో దానమిచ్చి, మీరు తినే దానిలో వారిని కూడా భాగస్వాములుగా చేసుకుని పండుగ చేసుకోవలసిందిగా ఆజ్ఞాపిస్తుంది. అందుకే ప్రతీ ముస్లిం ప్రవృత్తిలో దాన గుణాన్ని పెంపొందించటానికి పండుగను దానాల పండుగ తెలిపారు.

# నేడు ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్ఠ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం నందు ఆదివారం ఉదయం 8గంటల 39నిమిషాలకు ధ్వజస్థంభ, నవగ్రహమూర్తుల ప్రతిష్ఠ మహోత్సవం నారాయణస్వామి దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహ బాబు సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు తెలిపారు. ప్రతిష్ఠ ఉత్సవాలు శుక్రవారం వేదపండితులు అంకురార్పణ చేయగా శనివారం వివిధ పూజలు అభిషేకాలు హోమపూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. ఆదివారం ఉదయం వివిధ పూజలు హోమాలు నిర్వహించి అనంతరం నిర్ణీత శుభముహూర్త సమయాన యంత్రప్రతిష్ఠ, బింబస్థాపన అనంతరం ధ్వజస్థంభం ప్రతిష్ఠ, నవగ్రహ మూర్తుల ప్రతిష్ఠ వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య వైభవంగా నిర్వహించబడునని తదుపరి కుంభాభిషేకం మహాపూర్ణాహుతి అనంతరం శాంతికళ్యాణం పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేషనల్ త్రో బాల్‌కు విద్యార్థులు ఎంపిక



దర్శి, మేజర్‌న్యూస్: చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నేషనల్ మీట్ త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. చందలూరు పాఠశాల నుండి గతంలో మూడుసార్లు జాతీయ స్థాయికి ఆడిన క్రీడాకారులైన బ్రెట్టీ, ఇత్తడి ఆనంద్ జయకుమార్, ఇద్దరూ 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగు అసోసియేషన్ నేషనల్ మీట్ త్రో బాల్‌లో ఆడుటకు ఎంపిక చేశారు. మహారాష్ట్రలోని ముంబైలో ఈ క్రీడలో నిర్వహించబడతాయని పిడి అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గంధం గురు ప్రసాద్, పాఠశాల పిడిసోము అంజిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచి, గ్రామస్తులు క్రీడాకారులను అభినందించారు. బాగా ఆడి జిల్లాకి, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# దాసళ్లపల్లెలో అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్ల పల్లి గ్రామంలో వెలసిన కొర్రు పాటి అంకాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం మాను తిరుగుడు ప్రోగ్రాం మధ్యాహ్నం అమ్మవారికి ప్రత్యేక పూజలు సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. ఆదివారం తెల్లవారు జామున కొర్లబండి ఊరేగింపు జరుగును కుంకుమ బండ్లు ప్రదక్షణ జరుగుతాయి. సోమవారం ఉదయం ఐదు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పొంగళ్ల కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు పూసకూర బండ్లు, కుంకుమ బండ్లు, మేళతళాలూ, మంగళ వాయిద్యాలు, తప్పెట్లతో గ్రామంలోని పురవీధుల నుండి ఊరేగింపుగా వెళ్ళటం జరుగుతుంది. అంకాలమ్మ తల్లిని దర్శించుటకు విజయవాడ గుంటూరు నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేకంగా వస్తారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం కంభం బేస్తవారిపేట అర్ధవీడు మండలాల వారి ఆధ్వర్యంలో శాంతిరాం ఐ హాస్పిటల్ కర్నూల్, మృదులమోహన హాస్పిటల్ మార్కాపురం, హెచ్‌సిజి యంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఒంగోలు వారి సౌజన్యంతో ఉదయగిరి బృందావనం కళ్యాణ మండపం నందు ఉచిత కంటి, ఆపరేషన్, క్యాన్సర్, గైనకాలజీ మరియు ఆర్థోపేటిక్ పరీక్షలు నిర్వహించారు. కంటికి సంబంధించి డిఓఎ వాణి పరీక్షించారు. సుమారుగా 100 మంది హాజరైనారు. 50 మందికి ఆపరేషన్ కోసం కర్నూల్ శాంతిరాం హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళినారు. కార్డియాలాజిస్ట్ డాక్టర్ వాణి, ఎముకలకు డాక్టర్ మోహన్ కృష్ణ, గైనకాలజిస్ట్ డాక్టర్ మృదులనాయుడు, క్యాన్సర్ డాక్టర్ ఆళ్ల దీప్తి, డాక్టర్ బి.పి.రంగనాయకులు, డాక్టర్ మోహన్ కృష్ణ యామా, డాక్టర్ మృదుల నాయుడు, అర్ధవీడు ఎంపీపీ వెంకట్రావు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు పగిడి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి ఉదయగిరి మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు, హాజరత్ గూడెం వైస్ ప్రెసిడెంట్ తాడవ వెంకటేశ్వర్లు, ఆర్‌యంపి డాక్టర్ నక్క రామకృష్ణ, సంఘం గౌరవ సలహాదారులు, జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, విద్యాసంస్థల అధినేత, జనసేన సంయుక్త కార్యదర్శి కాల్వా బాలరంగయ్య, కాల్వా పాండు, డైరెక్టర్ గుర్రాల రామకృష్ణ, జనసేన కంభం మండల అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్, సందు నారాయణ, గుత్తి శ్రీనివాసులు, పగడాల పాండు ఉదయగిరి వెంకటేశ్వర్లు, పార్వ శంకర్, మునగాల మురళి, కాట్రా అధ్యక్షులు చెన్నకేశవుల భాస్కర్, డెంటిస్ట్ యేరువా శ్రీనివాసులు, రిటైర్డ్ ఆర్మీ సంగతాల ప్రసాద్, కమ్మిశెట్టి భాస్కర్, డాక్యుమెంట్ రైటర్ గిరిజానాథ్, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నలబుల వెంకటేశ్వర్లు, పులి లోహిత్, అనకాలమ్మ తిప్పా యూత్ నాయకులు కర్ల శివ, కాకర్ల నరేంద్ర, గజ్జెల చంద్ర, మన్నెపల్లి తేజ, ఉదయగిరి నవీన్, గణేష్ నగర్ యూత్ రవీంద్ర, నితిన్, హెచ్‌సిజి యంఎన్ఆర్ పిఆర్ఓ సంద్రపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మగౌరవాన్ని కించపరచటమే వైసిపి నైజం



దర్శి, మేజర్‌న్యూస్: శాతకర్ణుల పరిపాలించిన రాజధాని దేవతల రాజధాని అమరావతిని వైసీపీ నేతలు వేశ్యల రాజధాని అనటం మహిళల పట్ల వారికి ఉండే గౌరవానికి నిదర్శనమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అమరావతి ప్రాంత మహిళలను కించపరిచిన జగన్ ఛానల్‌ను వెంటనే నిలిపివేసి, డిబేట్లో మహిళలపై ఇష్టాను రీతిగా మాట్లాడిన కొమ్మినేని, కృష్ణంరాజు అనే వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయిపాటి శైలజను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. మహిళ లోకం కన్నీరు పెట్టేలా చేసిన జగన్ ఛానల్ ప్రసారాలను నిలిపివేయాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శైలజాకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు పంపినట్లు శనివారం డాక్టర్ లక్ష్మీ తెలిపారు. రాజధాని మహిళలను వేశ్యలుగా అభివర్ణిస్తూ కొమ్మినేని డిబేట్‌లో కృష్ణంరాజు అనే వ్యక్తి మాట్లాడడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ అతనిపై సుమోటోగా కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీ డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలపై సభ్య సమాజం తలదించుకుంటుందని, ఇటువంటి కించపరిచే వ్యాఖ్యలను యావత్ మహిళా లోకం తీవ్రంగా పరిగణిస్తూ ఛానల్ నిలిపివేయాలని, కొమ్మినేని, కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అని వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ మహిళా కమిషన్ వెంటనే చర్యలకు ఉపక్రమించాలని డాక్టర్ లక్ష్మీ డిమాండ్ చేశారు. ఇవన్నీ చూసి ఓర్చుకోలేక ప్రజలపై ప్రెస్ స్టేషన్‌తో ఆ పార్టీ, ఆ పార్టీ ఛానల్, ఆ పార్టీ పత్రికలు దుష్ప్రచారానికి దిగుతున్నాయి. వీటన్నింటిని తిప్పి కొట్టాలని, ప్రజా రాజధాని నిర్మాణానికి మన మంచి ప్రభుత్వానికి ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిపై విషం జిమ్మేందుకు రాజధాని మహిళలను జగన్ గ్యాంగ్ కించపరుస్తున్నారు. మహిళలకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని డాక్టర్ లక్ష్మీ డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# గుడారంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన: కేశన శంకర్రావు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీ కోసూరివారిపాలెంలో నెలకొన్న నర్రావారి విలవేల్పు శ్రీ గుడారంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రెండవ రోజు అయినా శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నిత్య పూజ, క్షీరాది పంచామృతభిషేకం, పుష్ప వస్త్ర పంచసై నాదివాసము నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు గుడారంకమ్మ ఆలయాన్ని సందర్శించి తల్లి ఆశీస్సులు పొందారు. జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య శంకర్రావును సాధారణంగా ఆహ్వానించి దృశ్యాలు వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ప్రతి మనిషి రోజుల్లో కొంత సమయాన్ని దైవ సన్నిధిలో గడిపిన నాడే మనసుకు ప్రశాంతత దొరుకుతుందన్నారు. ఇలాంటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సుబ్బయ్యను శంకర్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, సాగునీటి సంఘ అధ్యక్షులు నక్కల పౌల్ రాజు, సునీల్, బీసీ నాయకులు, టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.







## ఘనంగా బక్రీద్ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. మండలంలోని ఉలవపాడు, చాకిచర్ల, కరేడు, రామాయపట్నం గ్రామాల్లో మసీదుల్లో, ఈద్గాలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మత పెద్దలు చెప్పారు. అల్లా చూపిన శాంతి, దయ, కరుణ, దాన, సేవ మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మద్దూరి గౌరీ అమర్నాథ్ బక్రీద్ ప్రార్థనలో ....



చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై పవిత్ర ప్రార్థన చేసారు. నవాబుపేట, సాల్మన్ సెంటర్, పేరాల, ఈపురుపాలెం, జండ్రపేట ప్రాంతాల్లో ఈద్గా దర్గాలో ఉదయం నుంచే ప్రార్థన జరిపారు. నవాబు పేటలోని ఈద్గా వద్ద టిడిపి యువ నాయకులు మద్దూరి గౌరీ అమర్నాథ్ బక్రీద్ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిచారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ అవతవరపు జనార్ధన్, సయ్యద్ బాబు, రబ్బానీ, ముస్లిం పెద్దలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు త్యాగాలకు నమ్మకాలకు దానధర్మాలకు ప్రతీకగా అత్యంత పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగను శనివారం మండలంలో ముస్లిం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని సిఎస్‌పురం, కోవిలంపాడు, ఆనికాళ్ళపల్లె, నల్లమడుగుల, డిజిపేట, ఉప్పలపాడు, ఏ.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఈద్గాలను ప్రత్యేకంగా అలంకరించి ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాల్లో ఈద్గాలవద్ద పెద్దలను స్మరించుకుని మతగురువు బోధించిన అల్లాహ్ సూక్తులు సూచించిన అల్లా హితోపదేశం ప్రార్థనలు చేసి పవిత్ర బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం కుటుంబాల వద్ద సందడి నెలకొనగా దానధర్మాలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ ఘనంగా నిర్వహించుకున్నారు. తూర్పు గంగవరంలోని ముస్లింలు అందరూ కలిసి గ్రామంలో పాత మసీదు వద్ద నుంచి ర్యాలీగా దర్శి రోడ్డులోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు బక్రీద్ పండగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్





అద్దంకి, మేజర్‌న్యూస్: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా ముఖ్య మంత్రి పిలుపు మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశయ సాధనలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని పట్టణ శివారు 5 వ వార్డు రాజీవ నగర్ లో శనివారం చేపట్టారు. స్థానిక ముస్లిం సోదరులు మరియు రాజీవ్ నగర్ తెలుగు యువత నేతలు నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిఐ సుబ్బరాజు, మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ వంటి పండుగ రోజులను పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టటం ఎంతో శుభ పరిణామం అన్నారు. కాలుష్య నివారణలో మొక్కల పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు, ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ చిలుకూరి అనిల్ కుమార్, స్థానిక ముస్లిం సోదరులు, తెలుగు యువత నేతలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ చేయుత



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్టిపాటి నగర్‌లో నివసిస్తున్న షేక్ చిన మిరావలి అలియాస్ బుజ్జి, షేక్ సుభాన్ బిల కుమార్తె షేక్ మజీరా బీకి వివాహము నిశ్చయమైనది. వివాహానికి దాచిన 2 లక్షల రూపాయలు కొన్ని అనివార్యకారణంతో మోసపోయి దిక్కుతోచని పరిస్థితిలో దాతల సహాయం కోరుతున్నారు.ఆ సమయంలో కమిటీ సభ్యులకు విషయం తెలిసి వారికి కమిటీ తరపున శుక్రవారం ఉదయం 10 గంటలకు కమిటీ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సమయంలో సోదరి పరిస్థితి గమనించి స్పందించిన కొందరు దాతలు సహృదయంతో ఆమెకు షేక్ భాషా కేబుల్ జి హెచ్ నగర్ రూ.2వేలు, షేక్ రషీద్ రూ.2వేలు, పఠాన్ చిన్న కాలేషా వలి (టీచర్) రూ.2వేలు, జాస్తి సాంబశివరావు రూ.1000లు, ఎస్కె హాబీబా రూ.1000లు, ఆర్ఎస్ షామార్ట్ రహీమా రూ.500లు, ఖాజి గ్రానేట్ ఎస్కె ఖాజి రూ.1000లు, మరోక అజ్ఞాత దాత రూ.5 వేలు, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు పఠాన్ ఖాదరవలి, షేక్ బాషా (కేబుల్), ఉపా ధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పుట్టా అయ్యప్ప స్వామి, జాస్తి సాంబశివరావు, షేక్ హబీబా, బొల్లపల్లి పౌలు (పాస్టర్), షేక్ షరీఫా ( ఇస్మా యిల్ టీ కొట్టు), షూ మార్ట్ రహీమా, కే.హరి బాబు, బెన్ని బాబు (రిపోర్టార్) స్థానికులు. మీ రవలి దుదు నాగూరు, కళాయి నాగూరు పాల్గొన్నారు.

## బదిలీల ప్రక్రియను మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇచ్చిన హామీకి భిన్నంగా బదిలీ కౌన్సిలింగ్‌లో ఎస్జీటీలకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి పూనుకున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను ఇచ్చిన హామీ ప్రకారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఒంగోలులో జరిగే డీఈఓ కార్యాలయం ముట్టడికి ఉపాధ్యాయ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్.లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులు పీవీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి డి.ఖాసీం వలి, కోశాధికారి జి.శ్రీనివాసరావు, సభ్యులు ఐ.రాజశేఖర్ రెడ్డి, ఎన్.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ఆరు సిమెంట్ బల్లలు శనివారం ప్రారంభించారు. అద్దంకి పట్టణంలో ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాలలో, మాధవస్వామి గుడి, దత్త గుడి, బాల ఆంజనేయస్వామి గుడి దగ్గర ఒక్కొక్కటి చొప్పున, సింగరకొండ కాకతీయ సేవా సత్రం దగ్గర రెండు చొప్పున మొత్తం ఆరు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగినది. వీటికి పొట్టి వెంకట శివరావు(శివ) వారి తల్లిదండ్రులకు జ్ఞాపకార్థం నాలుగు బల్లలు, మలాది శ్రీనివాసరావు ఒక బల్ల, బాచిన శివ ధర పూర్ణచంద్రరావు ఒక బల్లకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రెటరీ చండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, బాచిన పూర్ణచంద్రరావు, అంజాద్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. సంతనూతలపాడు మండలం మైనంపాడు డొంక వద్ద గల ఈద్గా వద్ద శనివారం నాడు ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్ద ఆఫీజి ఫిరోజ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు నాయబ్, మునీరు, సుభాని, కాలేశా, బషీర్ తదితరులు బక్రీద్‌ను పురస్కరించుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో పేర్లమాన్యం, మైనంపాడు, తక్కెళ్ళపాడు, గుమ్మలంపాడు, మంగమూరు, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు.

### కనిగిరి పట్టణంలో..



కనిగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర బక్రీద్ పండుగను శనివారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ముస్లిం సోదరులు మసీదులు వద్ద నుండి ప్రదర్శనగా ఒంగోలు రహదారిలో గల ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు.

# మోడీ పాలనలో దేశం సుభిక్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పదకొండేళ్ళు పాటు సుపరిపాలన అందించారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని అన్నారు. మోడీ పదకొండేళ్ళ పాలనపై శనివారం ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీలో బిజేపి జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలు, సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జరిగిన కార్యక్రమాల్లో సాదినేని యామిని మాట్లాడుతూ నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంగా పెట్టుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అంత్యోదయ స్ఫూర్తితో సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, నినాదంతో ముందుకెళుతున్నారు అని పార్టీ శ్రేణులకు వివరించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాల గురించి వివరిస్తూ ఈనెల 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం 23వతారీఖున పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జి బలిదానం, ఈనెల 25వ తారీఖున భారతదేశానికి చీకటి రోజు అయినటువంటి 1975 ఎమర్జెన్సీ ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భాలను వివరిస్తూ ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు వివరించారు. జిల్లా ఇన్చార్జి రవిశంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సుపారిపల్లి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పివి శివారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొమ్మి నరసింగ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శివాజీ యాదవ్, నరాల శ్రీనివాసరెడ్డి, మాకినేని అమర శింహం, కూకట్ల నాగేశ్వరరావు, దండు శ్రీనివాస రావు, కావూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పదకొండేళ్ళ సుపరిపాలన**

**బిజేపి అధికార ప్రతినిధి సాదినేని యామిని**

# ప్రజా ఉద్యమాలే ఊపిరిగా కమ్యూనిస్టుపార్టీ

## రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు ఎల్లవేళలు అండగా నిలిచే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ ల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు( అన్న) పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్న నల్లూరి మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ ఒంగోలులో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహించటం ఆనందించ తగ్గ విషయం అన్నారు. ఆగస్టు 23వ తేదీన జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలకు రాష్ట్ర నలుమూలల నుండి కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, ఉద్యోగ వర్గాలకు చెందిన ప్రజలే కాకుండా వామపక్ష పార్టీల అభిమానులు, ప్రజలు వేలాది మంది పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు జిల్లాలోని ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.వెంకట్రావు, కోశాధికారి కె. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు కె వీరారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు,గద్దల రవి, నూనె జగన్మోహనరావు, ఆదినారాయణ, బోడపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్: త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని శనివారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బుగ్గ చలం ట్యాంక్ వెనుక వైపు గల ఈద్గాలో ముస్లిం సోదరులు పాల్గొని సామూహిక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, అందరూ ఆనందంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పలువురు హిందూ సోదరులు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 11న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన విజయవంతం చేయాలి

## హెలిఫ్యాడ్ స్థలాన్ని పరిశీలించిన తలశిల,బుచేపల్లి, నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి పర్యటనను జయప్రదం చేయాలని శాసనమండలి సభ్యులు తలసిల రఘురాం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు కోరారు. పట్టణానికి విచేయుచున్న సందర్భంగా హెలిఫ్యాడ్ స్థలాన్ని ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురామ్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి లతో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజవర్గం వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య, పంచాయతీ రాజ్ రాష్ట్ర వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి కెవి రమణా రెడ్డి, జిల్లా మాజి పి.డి.సి.సి.చైర్మన్ వై. ఎమ్.ప్రసాద్ రెడ్డి(బన్నీ), జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, కొనకన మిట్ల ఎంపీపీ మోరబో యిన మురళీకృష్ణ యాదవ్, మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి సంజీవరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి, జి శ్రీనివాసులు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాష, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలి, మండలపు శ్రీనివాసరెడ్డి, వైకాపా యువ నాయకులు, మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి, వైకాపా మహిళా నాయకురాలు ఉడుముల వరలక్ష్మమ్మ, మంగాపురం సర్పంచ్ భేతా ప్రకాష్ రెడ్డి, అమ్మవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# “ఎం.ఎస్.ఆర్” విద్యార్థుల విజయభేరి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో చీమకుర్తి ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో..గుజ్జుల శేఖర్‌రెడ్డి. 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును సాధించారు.

జాష్టి లోహిత 466/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు పొందారు. తాటికొండ చందన 464/470 మార్కులు, చిన్నం గోవర్ధని. 464/470 మార్కులు, గొర్రె ప్రేమిక464/470 మార్కులు సాధించిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు మరియు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి శివారెడ్డి., డైరెక్టర్లు ఎం నాగార్జున రెడ్డి, ఎం గోపి కృష్ణారెడ్డి, వి.వెంకరెడ్డి, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న సన్నెబోయిన వెంకటేశ్వర్లు



సంతమాగులూరు మేజర్‌న్యూస్:మండలంలోని పుట్టవారిపాలెం సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సన్నె బోయిన గురు యాదవ్ తండ్రి సన్నె బోయిన వెంకటేశ్వర్లు దాతృత్వాన్ని చాటుకున్నారు గ్రామంలో ముస్లిం సోదరులు నమాజ్ చేసుకునేందుకు ఈద్గా లేకపోవడంతో తన సొంత నిధులు రెండు లక్షల 50 వేల రూపాయలు వెచ్చించి ఈద్గా నిర్మించారు. ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా శనివారం తన కుటుంబ సభ్యులతో ఈద్గా వద్దకు వెళ్లి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు సర్పంచ్ సన్నిబోయిన గురు యాదవను వారి తండ్రి వెంకటేశ్వర్లను మాజీఎంపీపీ సన్నెబోయిన కొండలను ఘనంగా సత్కరించారు.

# రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించిన పొదిలి శ్రీ వివేకానంద విద్యార్థిని



పొదిలి, మేజర్‌న్యూస్: శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ బైపిసి పరీక్షా ఫలితాల్లో స్థానిక వివేకానంద కళాశాల విద్యార్థిని మహమ్మద్ తహేరా 440మార్కులు వచ్చాను 437 మార్కులు సాధించి రాసాయిలో మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో బైపిసి విభాగం నందు 440 మార్కులకు గాను 437మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చాటిన తాహేరా ఫాతిమాకు వివేకానంద జూనియర్ కాలేజీలో కళాశాల యాజమాన్యం కే.వీ రమణారెడ్డి, వై .వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ లు భవనం శ్రీనివాసరెడ్డి,మేడా కుమార్ మరియు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పిల్లలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ రాబోయే రోజులలో తమ విద్యార్థులు మరింత ప్రతిభా పాటవాలు ప్రదర్శించే స్థాయిలో అన్ని జాగ్రత్తలు తీసుకుని మంచి మార్కులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రాష్ట్ర ర్యాంకులతో "అక్షర" సంచలనం

### జూనియర్ ఎంపీసీ ఫలితాలలో వరుస ర్యాంకులు

### విద్య రంగంలో మార్గదర్శకుడిగా కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు



పామూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాలు సాధించి విద్యా రంగంలో సంచలనం సృష్టించారు. ఈ విజయానికి కీలక బాధ్యత వహించిన అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు. ఎన్.లక్ష్మీ ప్రణవి 467 మార్కులతో రాష్ట్రంలో 2వ ర్యాంకును సాధించగా, కదిరి పూజిత, మితికల నవీన, పాతాల నాగమణి 465 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకును పంచుకున్నారు. కె.అంజన్ సాయికుమార్ 464 మార్కులతో 5వ ర్యాంకును సాధించారు. ఈ ఫలితాల వెనుక కదిరి బాబు రంగారావు శ్రద్ధ, అనుభవం, సమగ్ర పర్యవేక్షణ ప్రధాన కారణం. విద్యార్థుల ప్రతిభను పరిగణలోకి తీసుకుని, వారికి కావలసిన సలహాలు, ప్రోత్సాహం అందిస్తూ ఆయన చూపిన మార్గదర్శకత్వం పామూరు విద్యా రంగానికి వెలుగునిచ్చింది. స్థానికులు, విద్యా వర్గాలు ఈ విజయాన్ని కదిరి బాబు రంగారావు నాయకత్వపు ఫలితంగా కొనియాడుతున్నాయి. పామూరు విద్యాభివృద్ధిలో ఆయన సేవలను గౌరవిస్తూ, ఆయన ప్రతిభను విద్యార్థుల విజయాలతో మరోసారి నిరూపించారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం



బట్టు తేజ | పీ. లక్ష్మి నారాయణ | బి. ధరణి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం విడుదల అయిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంప్రూవ్ మెంట్ పరీక్షా ఫలితాలలో శ్రీహర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం కొనసాగించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు పి.లక్ష్మీనారాయణ, బట్టు తేజ, బత్తుల ధరణి 470 మార్కులకు 466 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జూనియర్ బైపిసి నందు జి.ఉజ్వల హర్షిణి 440 మార్కులకు గాను 433 మార్కులతో ప్రథమ స్థానం పొందినది. ఎంఈసి విభాగం నందు ఎస్. మహేష్ 500 మార్కులకు 467 మార్కులు, సీఈసీ విభాగం నందు కె.వి పావని గ్రీష్మ 500 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. జూనియర్ ఇంటర్ నందు 465పైగా మార్కులను 26 మంది, 460పైగా మార్కులను 64 మంది 400పైగా మార్కులను 329 మంది విద్యార్థులు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాలల డీన్ దాది ఆంజనేయులు, అకడమిక్ డీన్ కరణం నారాయణ, ప్రిన్సిపాల్స్ దివి రమేష్, ఎం. ఏడుకొండలు, ఎఒ నంబూరి శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

### - ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు బక్రీద్ సందర్భంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ ఈద్గాలో ముస్లింలతో కలసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు, రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

### జిల్లా గ్రంథాలయ వేసవి శిక్షణ ముగింపులో జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: చిన్నతనం నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని పుస్తకాలు నిరంతరం చదువుతూ మంచి పౌరులుగా ఎదగాలని బాల్యంలో సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని తల్లిదండ్రులు కూడా పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా పుస్తకాలు ఇచ్చినట్లయితే పిల్లలు బాగా తయారవుతారని పిల్లలు బాల్యంలో చేయకూడని పనులను మంచి భవిష్యత్తు కోసం మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సవివరంగా తెలియజేశారు. శిక్షణ శిబిరంలో పిల్లలకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర యోగాంధ్ర పర్యావరణ పరిరక్షణ పేదరిక నిర్మూలన, పిఫోర్ పథకం అమలు గురించి అమరావతి అంశాలపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ కథారచన పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి శిక్షణ నిర్వాహకులకు జాయింట్ కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు బహుమతి ప్రధానం సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వేసవి శిక్షణ శిబిరం నిర్వహకులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది జి. శాంసన్, అనిల్, మృదుల్ కుమార్, శివకుమారి, గోవిందమ్మ, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారు

### వైకాపా జిల్లా ఇన్చార్జి బూచేపల్లి ధ్వజం



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులకు గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వైకాపా జిల్లా ఇన్చార్జ్, దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో రైతులు అన్ని విధాల సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా కేవలం వైసీపీ కార్యకర్తలను టార్గెట్ చేసి కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి 100 కోట్లతో మార్క్ఫెడ్ ల ద్వారా కొనుగోలు చేయించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడిపోతుంటే రైతులకు అండగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు చేస్తే, అప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు రెండు రోజులు హడావుడి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులు పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

సమావేశంలో శాసనమండలి సభ్యులు తలసిల రఘురాం, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు తనయుడు అన్నా కృష్ణ చైతన్య, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తీరంలో యోగాసనాలు

### సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పర్యాటక ప్రాంతాలలో యోగాసనాల సాధన ద్వారా యోగాభ్యాసంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించబోతున్నట్లు ఒంగోలు ఆర్డిఓ కె. లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటలకు కొత్తపట్నం బీచ్ ప్రాంతంలో ప్రజలు యోగాసనాలు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు శనివారం ఆమె స్థానిక అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బీచ్ వద్ద అనువైన మూడు స్థలాలను పరిశీలించగా, వీటిలో యోగాసనాలకు ఏ స్థలం బాగుంటుందో దాన్ని గుర్తించి వెంటనే పరిశుభ్రం చేయించాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం దీనిపై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మధుసూదన్‌రావు, కొత్తపట్నం ఎంపీడీవో శ్రీకృష్ణ, ఈవో ఆర్‌డి



వేణుగోపాల మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

అద్దంకి, మేజర్‌న్యూస్: ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మండల విద్యా కేంద్రం వద్ద శనివారం సాయంత్రం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి బదిలీల్లో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు పూర్ణచంద్రరావు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు మరియు స్కూల్ రిస్ట్రక్చర్ లో భాగంగా ఐక్య ఉపాధ్యాయ సంఘాలతో చర్చల్లో సందర్భంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రస్తుతం బదిలీల్లో వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడాన్ని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఎన్నో ప్రతిపా దనలు పెట్టినప్పటికీ ఒక్క ప్రతిపాదన కూడా ఒప్పు కోకపోగా



చివరికి ఒప్పుకున్నటువంటి సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయుల మాన్యువల్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఉండడంతో ఉపాధ్యాయులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. 700 మంది ఉపాధ్యాయు లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని లేకుంటే ఆదివారం పాత జిల్లాల్లో డిఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం జరుగుతుందనీ కావున అద్దంకి మండలం ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఉపాధ్యాయ సంఘం నాయ కులు బేతాళ పూర్ణచంద్రరావు మలాది నాగరాజు, కందులు గంగాధర్, జగన్నాథం బాబురావు, కరి రామయ్య, కేశవరావు, కోవి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ వేడుకల్లో షేక్ బడే నాయబ్ రసూల్ బృందం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఈద్గావద్ద జరిగిన పవిత్ర బక్రీద్ పండుగ ప్రార్ధన కార్యక్రమంలో కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్,మహారాష్ట్ర) పలువురు ముస్లింలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పెద్దలను స్మరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అల్లాహ్ హితోపదేశం భోదనల గురించి త్యాగాలకు దానధర్మాలకు ప్రతీకగా బక్రీద్ పండుగ విశిష్టత గురువులు వివరించారు. అనంతరం ఈద్గా వద్ద పలువురు పేదలకు వివిధ దానధర్మాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బడేనాయబ్ రసూల్, ఆర్.ఖాసింపీరా, ఆర్.కె.వలి, అహ్మద్ బాషా, గపూర్, రజ్జాబ్, షకేర్, పలువురు ముస్లిం సోదరులు ఉన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామ సమీపంలోని బలిజేపల్లి వెళ్లే రహదారిలో కొండపై ఒక చెట్టుకు యడవల్లి గ్రామానికి చెందిన సింగ సుధాకర్(35) వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భార్య భర్తలు గొడవపడి అతడు మనస్థాపానికి లోనై ఇంట్లో నుంచి వెళ్లి ఈ క్రమంలో గత నాలుగు రోజుల నుంచి అతను కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పలుచోట్ల వెతుకులాడటం జరిగిందని వారు తెలిపారు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దోర్నాల పోలీస్ స్టేషన్. పరిధిలో జరిగింది. ఒక వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే దోర్నాల ఎస్సై వి.మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతి చెందిన సింగ సుధాకర్‌కి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వృథాగా పోతున్న సాగర్ నీళ్లు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర హరిజనవాడ దగ్గర గత వారం నుంచి సాగర్ నీళ్ల పైపు పగిలిపోయి వచ్చే నీరంతా వృధాగా వెళుతున్నాయి. మండల అధికారులు నిత్యము ఆ రహదారిపై వెళ్తూ లీకైన పైపులు చూస్తూ ఉన్నారు తప్ప స్పందించడం లేదు. ఈ లీక్ వల్ల స్థానిక హైస్కూల్ నందు హరిజనవాడకు సాగర్ నీళ్లు వెళ్ళటం లేదు వెలిగండ్ల గ్రామంలో కూడా ఈ లీక్ వల్ల గ్రామస్తులు సాగర్ నీరును గత వారం నుంచి త్రాగుటకు



నోచుకోవటం లేదు కనుక సంబంధించి అధికారులు వెంటనే ఆ లీకులు కట్టివేసి ప్రజలకు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహొన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.

## మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్థిక చేయూత


దర్శి, మేజర్‌న్యూస్: కొత్తపాలెంకు చెందిన వెలుగోటి ఉదయ్ కుమార్ అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో మరణించారు. భర్తను కోల్పోయిన బాధిత మహిళ సుజాత దిక్కుతోచని స్థితిలో వుండగా, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు ఆమె ధీన పరిస్థితి గమనించి, సంస్థ



ద్వారా రూ.5వేలు, దాతల సహాయ సహకారాలతో రూ.6058వేలు, మొత్తం పదకొండువేలయాబై ఎనిమిది రూపాయలు బాధితురాలు సుజాతకు సంస్థ తరుపున ప్రతినిధులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దేవతి వరప్రసాదు, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి,అధ్యక్షుడు ధనిరెడ్డి వెంకటరెడ్డి, కోశాధికారి గొర్రెపాటి వేణు, చింతా తిరుపతి రెడ్డి,చీదెళ్ళ బసవయ్య, జె.సుశీలమ్మ, జూపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం మృతి టిడిపికి తీరనిలోటు: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి టిడిపికి తీరని లోటని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 1989 నుంచి తెలుగుదేశం పార్టీకి ఆయన సేవలందించారని,



1994లో జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారన్నారు. పల్లా సింహాచలం సౌమ్యుడిగా పేరుగాంచారని, శాసనసభ్యుడిగా ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచారని,వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, పల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని డాక్టర్ లక్ష్మీ తెలియజేశారు.

## యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో చీరాల పట్టణం పచ్చ తోరణం కళ్యాణ మండపంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఇంచార్జ్, అడ్వకేట్ కరుణారావు మాట్లాడుతూ యువత తాము అనుకున్న లక్ష్యం చేరేవరకు వెనకడుగు వేయరాదన్నారు. అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ శేఖర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే ఎంఎన్ రాయ్ వంటి ప్రముఖుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్డ్స్, జయంజె, కామధేను సంస్థల ప్రతినిధులు నాదెండ్ల కోటేశ్వరరావు, ఉమాదేవి, ప్రకాశమ్మ, మాజీ సర్పంచ్ చుండూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ సంఘాల నిరసన



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక దర్శి యం.ఆర్.సి కార్యాలయం వద్ద ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వెబ్ కౌన్సిలింగ్ విధానాన్ని రద్దు చేసి మాన్యువల్ కౌన్సిలింగ్ విధానాన్ని అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. గత పది రోజుల క్రితం ఉపాధ్యాయ సంఘాల సమావేశం లో గౌరవ విద్యాశాఖ కమిషనర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మాట ఇచ్చి నేడు వివిధ జిల్లాల్లో వెబ్ కౌన్సిలింగ్ అని ఎనేబుల్ చేయడం బలవంతంగా నమోదు చేసుకోవాలని వెబెక్స్ మీటింగ్‌లో ఆదేశాలు ఇవ్వడం ఉపాధ్యాయ వర్గానికి తీవ్ర నిరాశను కలిగించింది గత వారం రోజులుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ,కల్పించి ,మోడల్ పాఠశాలకు, ఉన్నత పాఠశాలలకు హెచ్.యంలను అందచేసి ఉపాధ్యాయులకు ఆనందాన్ని కలిగించిన ప్రభుత్వం ఎస్.జి.టిల విషయంలో నిరుత్సాహాన్ని కలిగించడం తగదని, విద్యా శాఖామంత్రి కల్పించుకుని మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి ఉపాధ్యాయ వర్గానికి అండగా ఉండాలని ఐక్య ఉపాధ్యాయ సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, దర్శి మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ విజయ్ కుమార్, ఎ.పి.టి.ఎఫ్.హెచ్ మండల ప్రధాన కార్యదర్శి బుర్రి శ్రీనివాసులు, ఎ.పి.టి.ఎఫ్ నాయకులు వై.రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఎం.నాగేశ్వరరావు, సహాధ్యక్షులు అట్లూరి రామారావు, గౌరవ అధ్యక్షులు ఎం.యల మాందారెడ్డి, బీవీ నారాయణ, కె.రోశయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామంలోని తాళ్లూరు రోడ్డులో అంబులెన్స్ వాహనం ద్విచక్ర వాహ నాన్ని ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. దర్శి వైపు నుండి అద్దంకి వెళుతున్న టీజీ29టి4192 ప్రైవేట్ అంబులెన్స్ ముండ్లమూరు గ్రామానికి చెందిన



తాతపూడి వెంకటేష్ (55) ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వెంకటేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన క్షతగాత్రుని 108 వాహనంలో అద్దంకి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతు వెంకటేష్ మరణించాడు. వెంకటేష్ మర ణించా డని వార్త వినగానే భార్య, పిల్లలు, బంధువులు బోరున విలపిస్తు న్నారు. వెంకటేష్ మృతితో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వెంకటేష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై కె. కమలాకర్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.